
ఎర్రవల్లిచౌరస్తా : హోలీ సంబురాలు జరుపుకొంటున్న పది పటాలము సిబ్బంది


వనపర్తి టౌన్ : అమ్మపార్కులో రెయిన్ డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు, మహిళలు


వనపర్తిలో..


గోపాల్‌పేట : పొల్కెపహాడ్‌లో హోలీ సంబురంలో యువకులు



ఖిల్లాఘణపురంలో హోలీ జరుపుకుంటున్న కాలనీవాసులు



పెద్దమందడిలో హోలీ జరుపుకుంటున్న యువకులు, చిన్నారులు


పాన్‌గల్ : తెల్లరాళ్లపల్లి తండాలో గిరిజనుల హోలీ సంబురాలు


మల్దకల్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు

అలంపూర్ చౌరస్తా : ఉండవల్లిలో హోలీ పండుగ జరుపుకుంటున్న కుటుంబ సభ్యులు




వనపర్తి టౌన్ : పోలీస్ సిబ్బందికి రంగులు పుస్తున్న ఎస్పీ


వనపర్తి టౌన్ : రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

# రంగుల్లో మునిగి తేలిన యువత

## • ఆనందోత్సావాల మధ్య హోలీ వేడుకలు

■ సంబురాల్లో పాల్గొన్న రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు

జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో హోలీ సంబురాలు శుక్రవారం అంబరాన్నంటాయి. పౌర్ణమిరోజున హోలీ పండుగను ప్రజలు వైభవంగా జరుపుకొంటారు. జిల్లాల కేంద్రాలతోపాటు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో రంగుల పండుగను ఘనంగా నిర్వహించారు. సెలవు రోజు కావడంతో మహిళలు, చిన్నారులు, ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ సంబురాల్లో మునిగి తేలారు. ఉదయం నుంచే పిల్లలు, పెద్దలు, మహిళలు అనే బేధం లేకుండా రంగులను చేత బూని మిత్రులు, స్నేహితులతో కలిసి సంబురాల్లో మునిగి పోయారు. వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో పోలీస్ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎస్పీ రావుల గిరిదర్‌తో పాటు డీఎస్పీలు, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరించి రంగులు పూసు, కొన్నారే మునిగితేలారు.

*- నమస్తే నెట్‌వర్క్, మార్చి 14*


పెద్దమందడిలో..


అయిజ : కాముని దహనం చేస్తున్న యువకులు


వనపర్తిలో చిన్నారికి రంగు నీళ్లు పోస్తున్న తోటి చిన్నారులు


గట్టులో హోలీ సంబురంలో గ్రామస్తులు


అయిజ : హోలీ సంబురాల్లో యువకులు


పెబ్బేరులో హోలీ వేడుకల్లో స్నేహితులు


గద్వాలటౌన్ : హోలీ ఆడుతున్న చిన్నారులు


వనపర్తి టౌన్ : తీసుకుంటున్న ఆదిగుతున్న యువత

## యాదగిరీశుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు


ఆలయంలో ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, మార్చి 14 : అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం యాగదిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయాధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రాలతో సత్కరించి, ఆశీర్వదించారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

## పాముకాటుతో వివాహిత మృతి

గట్టు, మార్చి 14 : పాముకాటుతో వివాహిత మృతి చెందిన ఘటన మండలంలోని రాయాపురంలో గురువారం రాత్రి చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు, స్థానికులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సరోజ వంట కలపను సేకరించడానికి సాయంత్రం సొంత పొలానికి వెళ్లింది. కలపను సేకరించే క్రమంలో ఆమెను పాముకాటు వేసింది. అయితే దీన్ని ఆమె గమనించలేదు. ఇంటికి చేరుకున్న కొంత సమయానికి సరోజ అపస్మారక స్థితికి చేరుకున్నది. వెంటనే ఆమెను చికిత్స కోసం గద్వాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. కాగా సరోజ భర్త ది వ్యాంగుడు. వీరికి ఒక కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు.

కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సరోజ మృతిచెందడంతో కుటుంబం వీధిన పడింది. ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతునొక్కలేరు

• బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

• నిరసన నేపథ్యంలో బీఆర్‌ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

అయిజ, మార్చి 14 : ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని అసెంబ్లీలో ఎక్కడ నిలదీస్తారోనని, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సర్కారు డొల్ల తనం ఎక్కడ బయటపడుతుందోనని బీఆర్‌ఎస్ నాయకులను అసెంబ్లీ నుంచి బయటకు పంపే ప్రయత్నం చేస్తుండడంతో పాటు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నేతలు, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేసి గొంతునొక్కాలని ప్రయత్నిస్తుందని బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఆరోపించారు. సర్కారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని ప్రభుత్వం సస్పెండ్ చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా హామీల అమలుపై కాంగ్రెస్ సర్కారుకు కంటిమీద కునుకులేకుండా చేస్తారనే కారణంతోనే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెండ్ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ సర్కారు దిష్టిబొమ్మ దహనం చేయాలని సిద్ధమవుతున్న బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్యను శుక్రవారం తెల్లవారు జామున జిల్లా కేంద్రంలోని ఆయన ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకోవడంతోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసి అయిజ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముక్తర్, బీఆర్‌ఎస్వీ పట్టణాధ్యక్షుడు వీరేశ్, పట్టణ మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, మత్తాలి, తులసీగౌడ్, మహేశ్, దర్జి వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.


అయిజరూరల్ : మండలాధ్యక్షుడిని అరెస్టు చేసిన పోలీసులు


అయిజ పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

### అరెస్టులు అప్రజాస్వామికం

అయిజరూరల్, మార్చి 14 : ప్రజలు, విద్యార్థుల సమస్యలు పరిష్కారామే లక్ష్యంగా పోరాటం చేస్తున్న బీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్వీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్వీ మండలాధ్యక్షుడు మత్తళి పేర్కొన్నారు. రెండు రోజుల కిందట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలు లేకుండా అసెంబ్లీ నుంచి బహిష్కరించడం హేయమైన చర్య అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతులను నొక్కడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందన్నారు.

జగదీశ్‌రెడ్డి బహిష్కరణకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తారనే భయంతో ఎక్కడికక్కడే బీఆర్‌ఎస్వీ నేతలను అరెస్టులు చేశారని పేర్కొన్నారు. శుక్రవారం ముత్తళిని ఆయన స్వగ్రా మం బింగిదొడ్డిలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల

## సర్వేశ్వర్‌రెడ్డికి ఘన నివాళి

ధరూరు, మార్చి 14 : గద్వాల మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పాగపుల్లారెడ్డి అల్లుడు సర్వేశ్వర్‌రెడ్డికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి నివాళులర్పించారు. మండలంలోని గార్లపాడు గ్రామంలోని సర్వేశ్వర్‌రెడ్డి స్వగృహానికి చేరుకొని, శుక్రవారం పార్థీవదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వృత్తిలో స్థిరపడిన సర్వేశ్వర్‌రెడ్డి ఎంతో మంది వైద్య విద్యార్థులను తీర్చి దిద్ది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పేద ప్రజల వైద్యానికి భాసటగ నిలిచామన్నారు. కార్యక్రమంలో ఆయనవెంట మండల స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను బకాయిదారులపై అధికారుల కొరడా

• మున్సిపల్ కమిషనర్ సైదయ్య

అయిజ, మార్చి 14 : ఆస్తిపన్ను, నల్లా బిల్లులు చెల్లించని బకాయిదారులపై మున్సిపల్ అధికారులు కొరడా జులిపిస్తున్నారు. ఆస్తిపన్ను, నల్లా బిల్లులు ఏళ్లుగా పెండింగ్ పెట్టిన ఇండ్లకు నల్లా కనెక్షన్లు తొలగిస్తున్నారు. శుక్రవారం అయిజ పట్టణంలోని బలిజపేటలో పదేళ్లుగా ఇంటి పన్ను పెండింగ్ ఉండడంతో మున్సిపల్ కమిషనర్ సైదయ్య నల్లా కనెక్షన్ తొలగింపజేశారు. ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, వ్యాపార, వాణిజ్య భవనాల పన్నులను సకాలంలో చెల్లించని యజమానులపై తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్రధానంగా పన్నులు చెల్లించని బకాయిదారులపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఈనెల 31 తర్వాత పన్నుల బకాయిలపై అధిక మొత్తంలో పెల్టీ విధించబడుతుందని, పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, నల్లా పన్నులు వెంటనే చెల్లించి బకాయిపై పెనాల్టీ పడకుండా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌వో లక్ష్మన్న, ఆర్‌ఐ విజయ్, బిల్ కలెక్టర్లు నరేశ్, వీరేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి ఒంటి పూట బడులు

మల్దకల్, మార్చి 14 : ఎండల నేపథ్యంలో శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో ఇంటి పూట బడులను ప్రారంభిస్తున్నట్లు ఎంఈవో సురేశ్ తెలిపారు. రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం తరగతులు 12:30గంటల వరకు కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రం ఉన్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతాయన్నారు. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని తెలిపారు.

## టీచర్ల క్రికెట్ మ్యాచ్‌లో పెబ్బేరు గెలుపు


మ్యాచ్ గెలిచిన పెబ్బేరు జట్టు

పెబ్బేరు, మార్చి 14 : పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాలకు చెందిన టీచర్ల మధ్య హోలీ సందర్భంగా శుక్రవారం క్రికెట్ పోటీలు జరిగాయి. స్థానిక మినీ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో శ్రీరంగాపురం జట్టుపై పెబ్బేరు జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పెబ్బేరు జట్టు 10 ఓవర్లు పూర్తి చేసుకొని 4 వికెట్లు కోల్పోయి 107 పరుగులు సాధించింది. 108 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీరంగాపురం జట్టు 9 వికెట్లు కోల్పోయి 68 పరుగులకే పరిమితమైంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా మహేశ్ నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

## రేపు మెగా వైద్యశిబిరం

గోపాల్‌పేట, మార్చి 14 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 16న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్ జిల్లెల ఆదిత్యారెడ్డి శుక్రవారం ప్రకనటలో తెలిపారు. మండలంలోని జయన్నతిరుమలాపురానికి చెందిన ప్రముఖ న్యూరోసర్జన్, దివంగత డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి జ్ఞాపకార్థం వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శాస్త్రవేత్తల కృషి ఎనలేనిది

మల్దకల్, మార్చి 14 : గణిత శాస్త్రవేత్త కృషి ఎనలేనిదని జీహెచ్‌ఎం సురేశ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు, జేసీబీ పట్టివేత

గోపాల్‌పేట, మార్చి 14 : అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఇ సుక ట్రాక్టర్లతో పాటు, జేసీబీని పోలీసులు ప ట్టుకున్నారు. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేర కు మండల కేంద్రానికి చెందిన కొమ్ము పుల్ల య్యా యాదవ్ శుక్రవారం చెన్నూరు వాగు నుం చి ఇసుక తరలించేందుకు వాగు వద్ద తన మూడు ట్రాక్టర్లకు జేసీబీతో ఇసుక లోడ్ చేశాడు. పోలీసులకు సమాచారం అందడంతో, అక్కడికి వెళ్లి ఇసుక ట్రాక్టర్లతో పాటు జేసీబీని పోలీస్ స్టేషన్‌కు తరలించి, ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18–28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748